**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.02.08-2018.**

# <u>బైకు ప్రమాదం కేసులో టాటా ఏసి డ్రైవర్‌కు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.14/2017, సెక్షన్ 304-ఎ ఐ.పి.సి 134 (ఎ),(బి) రెడ్ విత్ 187 యమ్.వి.యాక్ట్** కేసులో నిందితుడైన కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన ముక్కా నాగేశ్వర రావు(44)కు ది.02.08.2018న 12వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునికి రూ.1,000/లు జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఉంగుటూరు మండలం, మానికొండ గ్రామనికి చెందిన తిరువీది రాజేష్(30), తన బావగారైన జవ్వనపూడి కిరణ్ కుమార్(38) ది.17.01.2017వ తేది ఉదయం 8.30 గంటల సమయంలో తనకున్నటువంటి ఎపి27ఎబి7072 హోండా యూనికాన్ బైకుపై మానికొండలో గల తన చెల్లెలు ఇంటికి వెళ్ళుతుండగా నందమూరు ఇటుకల బట్టీల దగ్గరకు వచ్చు సరికి విజయవాడ నుండి గుడివాడ వైపు వెళ్ళు ఎని16టిఎ5747 నెంబరు గల టాటా ఏసి నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా అజాగ్రత్తగా టాటా ఏసిని నడిపి జవ్వనపూడి కిరణ్ కుమార్‌ను ముందు నుండి గ్రుద్ది అతను మృతికి కారకుడైనాడు. ఈ ప్రమాదంపై తిరువీది రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ ఎ.ఎస్.ఐ శ్రీ కరిముల్లా గారు కేసు నమోదు చేసి దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన ముక్కా నాగేశ్వర రావు(44)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి పద్మ సమీరా గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 9 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 12వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎ.రామ చంద్ర రావు గారు, ఈ రోజు అనగా ది.02.08.2018న నిందితునకు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---